క్లుప్తంగా

ఆలయాల అభివృద్ధికి కృషి



సునీతారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లచ్చిరెడ్డి గూడెంలో నూతన శివాలయ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సునీతారెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హన్మంత్‌రెడ్డి, అంజనేయులు,భిక్షపతిరెడ్డి, నర్సింహారెడ్డి, నర్సరెడ్డి ఉన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పెద్దశంకరంపేట(మెదక్): పేటలో జులై 1న నిర్వహించే రుక్మిణీవిఠలేశ్వర కల్యాణ మహోత్సవానికి రావాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి ఆదివారం ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళిపంతులు, ఎంపీటీసీ దత్తు, సీనియర్ నాయకులు ఆర్ఎన్.సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరి, సాయిరాం, ప్రవీణ్ తదితరులున్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛభారత్



తూప్రాన్: మల్కాపూర్‌లో చెత్తను తొలగిస్తున్న గ్రామస్తులు

తూప్రాన్: మండలంలోని ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో ప్రతీ ఆదివారం నిర్వహించే స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మినీ పార్కులో చేపట్టారు. పార్కులోని చెట్లకు పాదులు చేసి చెత్తా చెదారాన్ని తొలగించారు. ఇప్పటివరకు నిరంతరాయంగా 365 వారాలుగా గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు మన్నె నవీన్‌లు అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో స్వచ్ఛా భారత్‌ను నేచర్ ఐకాన్ యువత కొనసాగిస్తున్నారు. ఆదివారం 271వ వారం స్వచ్ఛభారత్ చేపట్టి యూత్ భవనం, గ్రంథాలయం వద్ద స్వచ్ఛ భారత్ నిర్వహించి, మొక్కలను నాటారు. అనంతరం చెత్తా, చెదారాన్ని తొలగించారు. గ్రామానికి చెందిన యువకుడు బీఆర్ఎస్ సోషల్‌మీడియా మండల ఇన్‌చార్జ్ రఘుగుజ్జి యువతకు ఉపయోగంగా ఉంటుందని సొంత నిధులతో సొండ్‌బాక్స్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువత, తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరు లోగా ఈకేవైసీ చేయించుకోవాలి

శివ్వంపేట(నర్సాపూర్): పీఎం కిసాన్‌కు సంబంధించి ఈకేవైసీ ఈ నెల 30 వరకు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈకేవైసీ చేయించుకొని రైతులు తప్పకుండా వారికి సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డుతో పాటు బ్యాంకు అకౌంట్ నంబర్ ఇవ్వాలని కోరారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని బహిరన్‌దిబ్బ గ్రామంలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీమ్ రావ్ యూత్ అధ్యక్షుడు ప్రభు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మమ్మ, దళిత సంఘం నేతలు సూర్యకుమార్, బల్‌రాం, రవి, దేవిరాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దళిత సంఘం నేతలు

ప్రయాణ'ప్రాంగణ' తిప్పలు

- బస్టాండ్‌కు రాని ఎక్స్‌ప్రెస్ బస్సులు
- మెయిన్ రోడ్డుపైనే ఆపుతున్న వైనం
- దూరప్రాంత ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు



బస్టాండ్ నిర్మాణానికి స్థల పరిశీలన చేస్తున్న చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ (ఫైల్)

రామాయంపేట(మెదక్): ఒకప్పుడు నియోజకవర్గ కేంద్రంగా విలసిల్లిన రామాయంపేట పరిస్థితి నేడు దయనీయంగా తయారైంది. జాతీయ రహదారి పక్కనే ఉన్నా.. పట్టణంలోకి ఎక్స్‌ప్రెస్ బస్సులు రావడంలేదు. మెయిన్ రోడ్డు నుంచి లోపలికి సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉండడంతో బస్సులు నేరుగా హైవే మీద నుంచి వెళ్లిపోతున్నాయి. దీంతో దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. సమస్యను పరిష్కారానికి మరో బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని ప్రజల నుంచి వినతులు రావడంతో రెండేళ్ల క్రితం ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కొత్త బస్టాండ్ కోసం స్థల పరిశీలన చేశారు. పనులు ప్రారంభం కాకపోవడంతో సమస్య ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైంది.

రెండేళ్లుగా అవస్థలు

- జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న రామాయంపేట బస్టాండ్‌కు గతంలో ప్రతిరోజూ కనీసం వందకు పైగా ఆర్టీసీ బస్సులు వచ్చేవి.
- ప్రతి రోజు సుమారు 4 నుంచి 5వేల మంది ప్రయాణికులు ఇక్కడ నుంచి వివిధ ప్రాంతాలకు వెళుతుంటారు.
- పట్టణంలో నాలుగు జూనియర్ కళాశాలలతో పాటు రెండు డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు ఉండగా, ప్రతిరోజూ కనీసం ఐదు వేలమంది విద్యార్థులు చదువుకునేందుకు రామాయంపేటకు వచ్చేవారు.
- కామారెడ్డి, నిజామాబాద్, బోధన్, ఆర్మూర్, నిర్మల్, ఆదిలాబాద్ డిపోల నుంచి రామాయంపేట మీదుగా హైదరాబాద్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సులు గతంలో బస్టాండ్‌లోకి వచ్చేవి.
- ప్రస్తుతం ఈ డిపోలకు చెందిన బస్సులు నాలుగైదు తప్పించి పట్టణంలోకి రాకుండా నేరుగా జాతీయ రహదారిపై నుంచే వెళుతుండడంతో ఇక్కడి ప్రయాణికులు హైదరాబాద్ వెళ్లేందుకు మరో బస్సును చూసుకుంటున్నారు.
- వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వ్యాపారులు, ప్రయాణికులు రాత్రిపూట రామాయంపేటకు రావాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది.
- రామాయంపేటలో ఎక్స్‌ప్రెస్ బస్సులకు స్టాప్ ఉన్నా.. బస్సులు మాత్రం బస్టాండ్ రావడంలేదు.
- దీంతో ప్రయాణికులు కామారెడ్డి టికెట్ తీసుకొని పట్టణ శివారులో జాతీయ రహదారిపై దిగి చిమ్మ చీకట్లో కాలినడకన పట్టణంలోకి వస్తున్నారు.



రామాయంపేట బస్టాండ్

- ఈ విషయమై పట్టణ ప్రజలు, చుట్టు పక్కల గ్రామాల వారు పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.

అమలుకానీ హామీ

2021లో ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెండేళ్ల బస్టాండ్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. అప్పట నుంచి ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. ఈ విషయమై మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్‌ను సంప్రదించగా.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు



కేంద్రమంత్రి పురుషోత్తం రూపాలను సన్మానిస్తున్న ఆలయ ఈఓ శ్రీనివాస్



ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డిని సన్మానిస్తున్న ఆలయ ఈఓ శ్రీనివాస్

పాపన్నపేట(మెదక్): కేంద్ర మత్స్యశాఖ మంత్రి పురుషోత్తం రూపాల ఆదివారం ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ ఈఓ శ్రీనివాస్, అర్చక బృందం సిబ్బంది పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనను శాలువతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ వారిని సన్మానించారు.

గ్రామ అభివృద్ధికి సహకరించాలి

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు సహకరించాలని ముప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ప్రభావతి అన్నారు. ఆదివారం మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ప్రభావతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి తాము నిరంతరం కృషి చేస్తుంటే ఉప సర్పంచ్, పాలకవర్గం సభ్యులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ కుంట శిఖంను కాపాడాలని చెప్పాను. దీంతో శనివారం గ్రామపంచాయతీ పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేయగా పాలకవర్గం సమావేశాన్ని సభ్యులు బాయ్‌కట్ చేశారని వాపోయారు. ఇప్పటికైనా పాలకవర్గం సభ్యులు అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు.



మాట్లాడుతున్న సర్పంచ్ ప్రభావతి

నిబంధనలు పాటించాలి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రజలు రహదారి నిబంధనలను తప్పకుండా పాటించాలని ఎస్ఐ బాలరాజు, కేఎన్ఆర్ఎస్‌పీపీఎల్ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేఎన్ఆర్.ఎస్‌పీపీఎల్ ఆధ్వర్యంలో కమలాపూర్ గ్రామంలో ప్రజలకు రోడ్డు నిబంధనలపై వారు అవగాహన కల్పించారు. జాతీయ రహదారిపై ప్రయాణించే సమయంలో సీటు బెల్టు ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి, మొబైల్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, రాంగ్ రూట్‌లో ప్రయాణించొద్దని, పశువులను రోడ్లపై వదలొద్దని, ఏదైనా ప్రమాదాలు జరిగితే 1033కి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాములు, ఎంపీటీసీ స్వప్న, మేనేజర్ మహమ్మద్ ఖాజా మోయినొద్దీన్, హైవే సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ బాలరాజు

గొర్రెల పంపిణీ

తూప్రాన్: మండలంలోని వెంకటరత్నాపూర్, ఇస్లాంపూర్ గ్రామాల్లో 2వ ఫేజ్ 12 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేసినట్లు మండల పశువైద్యాధికారి లక్ష్మి ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక్కో యూనిట్‌లో 21 గొర్రెల చొప్పున ఉంటాయని తెలిపారు. యూనిట్ ధర రూ.1.70 లక్షలు కాగా రత్నాపూర్ గ్రామానికి చెందిన 10 మంది, ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు 2వ ఫేజ్‌లో యూనిట్‌కు రూ.43.750 చొప్పున చెల్లించినట్లు తెలిపారు. మిగతా ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలను అందజేసిందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారులు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



శివ్వంపేట(నర్సాపూర్): స్వామివారికి పూజలు చేస్తున్న మాధవానంద సరస్వతీ

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని చిన్నగొట్టిముక్ల చాకరిమెట్లలో కొలువైన సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ సార శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకులు శాస్త్రుల దేవదత్తశర్మ ఉన్నారు.

సికింద్లాపూర్‌లో ..

సికింద్లాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఆదివారం ఆషాఢమాసం సందర్భంగా స్వామి వారికి ఆలయ అర్చకులు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ శశీధర్‌గుప్తా, ప్రధాన అర్చకులు ధనుంజయ్‌శర్మ, విద్యాకర్‌చారి, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): తునికి నల్లపోచమ్మదేవి ఆలయంలో ఆదివారం భక్తులతో రద్దీ నెలకొంది. వివిధ జిల్లాల నుంచి ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని కొర్విపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పోచమ్మ బోనాల ఉత్సవాల్లో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనేజేషన్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం మండలంలోని చిట్కుల్ శివారులో మంజీరా తీరాన వెలసిన శ్రీ చాముండేశ్వరీ అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు చేసి, ఒడిబియ్యంతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వడియారం గ్రామంలో శనివారం రాత్రి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి బోనాలను ఊరేగించి, అమ్మవారికి సమర్పించుకున్నారు. ఆదివారం కర్నాల్‌పల్లి ఎల్లమ్మ ఆలయంలో పలు గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకొని ఎల్లమ్మ కల్యాణం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని అంతారం గ్రామంలో ఆషాఢమాసం పురస్కరించుకొని పోచమ్మతల్లికి ఆదివారం ఘనంగా బోనాలు సమర్పించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు అమ్మవారికి ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం కొనసాగిన ఈ కార్యక్రమం డప్పు చప్పుళ్లతో, శివసత్తుల శిగాలతో, పోతురాజుల విన్యాసాలతో, యువకుల నృత్యాలతో బోనాల కార్యక్రమం ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నరహరి, వార్డు సభ్యులు చెన్నయ్య, ప్రకాశ్, స్నేహలత, నారాయణ, ప్రవీణ్, గ్రామ మహిళలు, యువకులు, చిన్నారులు, చుట్టూ పక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని శాలిపేట గ్రామంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ దేవతల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామదేవతలైన బొడ్రాయి, ఊరదమ్మ, ముత్యాలమ్మ విగ్రహాలను ప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోచయ్య, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఉప సర్పంచ్ అంజనేయులు పాల్గొన్నారు.



బోనాలతో గ్రామస్తులు

సీఎం సహాయ నిధి ఓ వరం



చెక్కు అందజేస్తున్న సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): పేద, మధ్య తరగతి కుటుంబాల కోసం ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం గోమారంలోని తన నివాసంలో అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు భిక్షపతిరెడ్డి, నర్సింలు, శ్రీశైలం, చెన్నాపూర్ అంజి తదితరులు ఉన్నారు.

నిజాంపేట(మెదక్): మండలం పరిధిలోని వెంకటపూర్ కె గ్రామానికి చెందిన బొమ్మ పరశురాములుకు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాశ్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ మేరకు ఆదివారం వెంకటపూర్ కె గ్రామానికి చెందిన బొమ్మ పరశురాములుకు మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బండ ప్రకాష్ కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దయాకర్, మధు, రాజేందర్ కనకయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్ జనం సాక్షి విలేకరి మహేందర్‌రెడ్డి తల్లి వీరమణి అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో ఆదివారం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆమె భౌతికాయానికి నివాళులర్పించారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వీరప్ప, నాయకులు ఉన్నారు.

పఠనోత్సవం జయప్రదం చేయాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఈ నెల 26 తేదీ నుంచి జూలై 31 వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పఠనోత్సవ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆదివారం చిలప్‌చెడ్ మండల నోడల్ అధికారి విఠల్ అన్నారు. ఈ కార్యక్రమాలను ఆయా పాఠశాలల హెచ్ఎంలు పర్యవేక్షించాలన్నారు.

28న రేగోడ్ సర్వసభ్య సమావేశం

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీపీ సరోజన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సీతారావమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆదేశించారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

'ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి'

మెదక్ మున్సిపాలిటీ: ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నరేశ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, ఆంజనేయులు, సత్యనారాయణ, గంగయ్య, మాణిక్యం, రాములు, రమేశ్, ఆంజనేయులు, కార్తీక్, ఆది సురేందర్, బండ రాము, బండ శేఖర్, ముదిరాజ్ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): ముదిరాజ్‌లను అసభ్య పదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శివ్వంపేట మండల ముదిరాజ్ సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం శివ్వంపేటలో కౌశిక్‌రెడ్డి వాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ముదిరాజ్‌లను కించపరిచేలా మాట్లాడిన అతనిపై ప్రభుత్వం చర్యలు తీసుకునేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని నాయకులు వెంకటేశ్, వెంకట్ స్వామి, సంతోశ్, యాదగిరి, వినోద్, నగేశ్, నాగరాజు తదితరులు అన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలోని మెదక్ – నర్సాపూర్ జాతీయ రహదారిపై ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన వారిలో మండల ముదిరాజ్‌లు రమేశ్, చంటయ్య, గోపాల్, నర్సింలు, బాలరాజ్, కిష్టయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ముదిరాజ్‌లకు క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు పరమేశ్ అన్నారు. మండలంలో ఎంపీపీ శ్రీనివాస్ ముదిరాజ్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో సిద్ధిరాములు, నర్సింలు, సోమసత్యనారాయణ, రవి, గోపి, మహేశ్ తదితరులు ఉన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రంలో జోగిపేట – నర్సాపూర్ ప్రధాన రహదారిపై ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన వారిలో ముదిరాజ్ నాయకులు రమణారావు, బెస్త లక్ష్మణ్, దశరథ్, నర్సింలు, జనార్దన్, అంకం యాదగిరి, హన్మంత్, గంగాధర్, కొన్యాల యాదగిరి, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిపై బీఆర్ఎస్ అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని ముట్రాజ్‌పల్లి గ్రామ ముదిరాజ్ సంఘం, మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సభ్యులు సతీశ్, అన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన వారిలో మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు దాసరి నరేశ్, తదితరులున్నారు.



చిలప్‌చెడ్‌లో కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం



శివ్వంపేటలో ..

సంక్షిప్త వార్తలు

◆ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా అశోక్‌గౌడ్



నర్సాపూర్: కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా రెడ్డిపల్లి ఉపసర్పంచ్ అశోక్‌గౌడ్‌ను నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు అందజేశారు. ఆదివారం నర్సాపూర్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పార్టీ నాయకులు గాలి అనిల్‌కుమార్, ఆవుల రాజిరెడ్డి, ఆంజనేయులు తదితరులు బీసీ సెల్, ఇతర సెల్ కమిటీల ప్రతినిధులకు నియమకం ఉత్తర్వులు అందజేశారు. మండల శాఖ అధ్యక్షుడిగా అశోక్‌గౌడ్‌ను నియమించగా, ఉపాధ్యక్షుడిగా అశోక్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శులుగా శ్రీశైలం యాదవ్, బోగరవి, కార్యదర్శులుగా మధుసూదన్‌గౌడ్, గానుగు భాస్కర్, కోశాధికారిగా శ్రీరాంసంజీవ, కార్యవర్గ సభ్యులుగా అంజి, యాదగిరిగౌడ్‌లను నియమించి అందరికి ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ.. మండలంలో బీసీ సెల్ కార్యక్రమాలు విస్తతంగా చేపట్టడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

◆ విరాళం



శివ్వంపేట(నర్సాపూర్): సమాజంలో ప్రతీ ఒక్కరు భక్తిభావంతో ఉండాలని జెడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా అన్నారు. మండల పరిధిలోని లచ్చిరెడ్డిగూడంలో శివాలయం నిర్మాణానికి రూ.50 వేలు, సీతారం తండాలో దుర్గమాత ఆలయ నిర్మాణానికి రూ.40 వేల విరాళం జెడ్పీటీసీ ఆదివారం అందజేశారు. ఆలయాల నిర్మాణ నిర్వాహకులు విరాళం కోసం జెడ్పీటీసీని కోరగా అందుకు జెడ్పీటీసీ స్పందించి ఆయా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని నిర్వాహకులకు విరాళం అందజేశారు. గ్రామాల్లో ఉన్న ఆలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, నాయకులు రాంరెడ్డి, సురేందర్‌రెడ్డి, కుమార్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

◆ నేడు పాఠశాలలు బంద్‌కు పిలుపు

నిజాంపేట(మెదక్): మండల పరిధిలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు నేడు బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని అలాగే పెండింగ్‌లో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. అలాగే ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు పాఠశాలల్లోనే పుస్తకాలను విక్రయిస్తున్న స్థానిక విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. అంతేకాకుండా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

◆ దాతల సహాయం గొప్పది

శివ్వంపేట(నర్సాపూర్): ఆలయాల అభివృద్ధి కోసం దాతలు అందిస్తున్న సహాయం గొప్పదని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. మండలంలోని నవాబుపేట పంచాయతీ రాములు తండాలో జగదాంబ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్‌గుప్తా రూ. 21 వేలు విరాళం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ హరికృష్ణ మాట్లాడుతూ.. తండాలో భక్తిమార్గం పెరిగిందన్నారు. ప్రతీ తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ నారాయణగుప్తా, బీఆర్ఎస్ నాయకులు శేఖర్‌గౌడ్, గణేశ్, నత్తయ్య తదితరులు ఉన్నారు.

◆ ఆర్థికసాయం

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలోని భూంపల్లి గ్రామానికి చెందిన బొల్లు ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య ఆదివారం పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా ఇటీవల మరణించిన కుంట నర్సవ్వ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు అందజేశారు.